నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం16
మే 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు


# పడగ విప్పిన బెట్టింగ్ భూతం

**-నాశనం అవుతున్న యువత జీవితం**

**-ప్రస్తుతం విజయాల పై బెట్టింగ్**

**-కోట్లకు చేరుకున్న వైనం**

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )**

**నిన్నటి వరకు ఎన్నికల ప్రచారం లో నిమగ్నమై ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ రాజకీయ చదరంగం నడిపిన నేతలు ఇప్పుడు తమ అభ్యర్థి గెలుస్తారంటూ కోట్లలో బెట్టింగు లకు సిద్దమౌతున్నారు. గెలుపు తమదే తమదని బెట్టింగ్ లకు తెరలేపుతున్నారు. ప్రస్తుతం ఐ. పి.ఎల్ క్రికెట్ జరిగితున్నందు వలన బెట్టింగు ల జోరు కొనసాగుతుంది. ఎన్నికల పోలింగ్ పూర్తి కావడం తో క్రికెట్ బెట్టింగ్ భూతం రాజకీయాలలోకి ప్రవేశించి యువత జీవితం సర్వనాశనం చేస్తుంది.**

**నేటి వరకు క్రికెట్ బెట్టింగ్.......**

ఐ. పి.ఎల్. క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్నందు వలన జిల్లా లో క్రికెట్ బెట్టింగ్ జోరుగా జరుగుతుంది. ఓవర్, ఓవర్ కు, మ్యాచ్ లో గెలుపు పై ఆన్లైన్ లో యువత లక్షలాది రూపాయలు బెట్టింగ్ లు కాసి అప్పులు పాలవుతున్నారు. ఈ బెట్టింగ్ లు నిర్వహిస్తున్న వారు భారీ మొత్తం లో కమిషన్ లు ఇస్తున్నందు వలన పోలీస్ శాఖ అటు వైపు కూడా చూడదనే ధీమా సైతం ఉంది.



**ప్రస్తుతం విజయాల పై బెట్టింగ్ లు...**

సార్వత్రిక ఎన్నికలు పూర్తి కావడం తో ఆ ఎన్నికల విజయాలు పై బెట్టింగ్ జోరు అందుకున్నాయి. జూన్ నాల్గవ తేది ఫలితాలు వస్తాయి. కానీ బెట్టింగ్లు ఇప్పటి నుంచే ప్రారంభమై న్నాయి. జిల్లా లోని కావలి, కందుకూరు, ఉదయ గిరి, ఆత్మకూరు, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవ ర్గాలు నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ఈ బెట్టింగ్ లు జోరుగా సాగుతున్నాయి. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. విజయం ఖాయమని భావించి ఇక్కడ గెలుపు పై కాకుండా మెజారిటీ ల పై ఎక్కువగా బెట్టింగ్ లు సాగుతున్నాయి. జిల్లా లో ఎక్కువగా ఆత్మకూరు, ఉదయగిరి, నెల్లూరు రూరల్, కావలి అసెంబ్లీ నియోజకవర్గాల్లో బెట్టింగ్ లక్షలు దాటి కోట్ల వైపు వెల్లినట్లు సమాచారం. కోవూరు నియోజకవర్గం లో అభ్యర్థి మెజారిటీ పై బెట్టింగ్ లు సాగుతున్నాయి. ఇరవై రోజులు ముందే బెట్టింగ్ లు జోరుగా ఉంటే ఫలితాలు వచ్చే జూన్ నాల్గవ తేది నాటికీ బెట్టింగ్ లు ఏ స్థాయి కి చేరుకుంటాయోనని ఆందోళన వ్యక్తం అవుతుంది.

# ఆశల పల్లకిలో హై లెవెల్ కెనాల్

**-చిరకాల స్వప్నం నెరవేరే దెన్నటికో**

**-నిర్మాణ పనులకై ఎదురుతెన్నులు**





**అనంతసాగరం (మేజర్ న్యూస్ )**మెట్ట ప్రాంత మండలాలకు సాగు త్రాగు నీరు అందించాలన్నదే ప్రాజెక్ట్ మహా సంకల్పం. భూ సేకరణలో జాప్యం, నిధుల కొరత, నిర్మాణాలకు అడుగడుగున అడ్డంకులుగా మారాయి. గుత్తేదారు ఆలస్యం, ప్రభుత్వాల అలసత్వం రైతాంగ ఆశలపై నిట్టూర్పులనే మిగిల్చిన వైనం. ఆత్మకూరు ఉదయగిరి సెగ్మెంట్లలోని దుర్భిక్ష కరువు ప్రాంతాల కడగండ్లను సోమశిల జలాలతో కడ తీర్చాలనిది హై లెవెల్ లిఫ్ట్ కెనాల్ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశం. ఏప్రిల్ 1, 2013 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు అప్పటి ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పనులకు శంకుస్థాపన చేశారు.అట్టహాస శిలాఫలక ఏర్పాటు తో కరువు పీడిత ప్రాంత రైతాంగం ఆనందోత్సాహం పొందారు. అయితే ఆ తరువాత కొన్ని సంవత్సరాల వరకు భూ సేకరణ కొనసాగింది. క్రమంలో అటవీ, రెవిన్యూ భూమి,వాటి పరిహార చెల్లింపులు ప్రారంభ పనులకు తీవ్ర కాలయాపన జరిగింది.రెండు దశలలో విడతల వారీగా నిధుల మంజూరు తో పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం అధికారులు సంకల్పించారు. తొలిగా 853 కోట్ల రూపాయల ప్రతిపాదిత వ్యయం కాగా, తదుపరి ఫేజ్ 2 క్రింద 648 కోట్ల రూపాయల నిధుల కేటాయింపులు జరిగాయి. మొత్తం కెనాల్ ప్రాజెక్ట్ నిర్మాణానికి 5320 ఎకరాల అవసరం కాగా 2690 ఎకరాలను మాత్రమే భూసేకరణ జరిగింది. సోమశిల ప్రాజెక్టు వద్ద ఉత్తర కాలువతో అనుసంధానిస్తూ భారీ పంప్ హౌస్ ను నిర్మించారు. భాగంగా ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గంలోని ముఖ్యంగా నాలుగు మండలాలకు సంబంధించి 90 వేల ఎకరాల కు సాగునీరు అందించాలి. అంతేకాక ఆ మండలాలకు చెందిన 58 రెవెన్యూ గ్రామ పరిధిలోని 2.5 లక్షల ప్రజలకు త్రాగునీరు అందించాలి. మొత్తం ప్రాజెక్ట్ లో భాగంగా మొదటి దశలో 5 మినీ రిజర్వాయర్లను, రెండవ దశలో అదనంగా మరో రెండింటిని నిర్మించాల్సి ఉంది.సోమశిల నుండి భారీ పైపు లైన్ ద్వారా ఐదు టీఎంసీల నీటిని తరలించి రిజర్వాయర్లకు నింపుకుని ఉదయగిరి వరకు గల నీటి ఎద్దడి ప్రాంతాలకు తరలించాలన్నది ఉద్దేశం. అయితే కార్యాచరణ, నిర్మాణాత్మక కొనసాగింపు విషయంలో అనేక అవాంతరాలు నేటికీ అడ్డుగోడ లా నిలుస్తున్నాయి.భూ సేకరణలో పరిహార చెల్లింపులు దశలవారీగా జరుగుతూ ఉండటం. కోల్పోయిన రైతులు ప్రభుత్వం నష్టాన్ని ఇచ్చేవరకు పనులు చేపట్ట రాదని భీష్మించుకుని కూర్చోవడం జరుగుతూ వచ్చింది. గతంలో భూసేకరణ కు చుక్కల భూమి తీవ్ర ఆటంకంగా ఉండేది ప్రస్తుతం ఆ విషయంలో సమస్య లేకపోవడం ఓ అనుకూల పరిస్థితిగా చెప్పవచ్చు. నిధుల కొరతతో సదరు గుత్తేదారునికి సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం పనుల పురోగతికి విఘాతం కలిగించేలా చేసింది.సోమశిల ప్రాజెక్టు నుంచి పీకే పాడు వరకు గ్రావిటీ ద్వారా నీటి తరలింపు అక్కడ పంప్ హౌస్ ఏర్పాటు. అటు నుంచి నీటిని మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లి కి తరలించి అక్కడ ఏర్పాటుచేసిన మినీ బ్యాలెన్స్ రిజర్వార్లోకి పంపి. అటు నుంచి పొంగూరు, ఇసుకపల్లి, పెగళ్లపాడు, కంప సముద్రం, గుండె మడగల ఇలా మర్రిపాడు, వింజమూరు ఏఎస్పేట మండలాల్లోని పలు కరువు ప్రాంతాలను అనుసంధానం చేస్తూ పూర్తిస్థాయి నిర్మాణ పనులు జరగాల్సి ఉంది. అయితే ఈ తరహాలో సోమశిల జలాలను తరలించే క్రమంలో భూ నైసర్గిక స్వరూపాన్ని బట్టి ప్రతికూల పరిస్థితులు మెండుగా ఉన్నాయి. అయినప్పటికీ లిఫ్ట్ ఇరిగేషన్ పద్ధతి ద్వారా జలాలను మెట్టప్రాంతాలకు తరలించి రైతాంగ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చాలన్న దృఢ సంకల్పం ఆ తరువాత ఏ ప్రభుత్వ యంత్రాంగంలోను కానరాని పరిస్థితి. ఇలా మెగా సంస్థ పదేళ్లలో పూర్తి చేయాల్సిన ఈ ప్రాజెక్టు పనులు నేటికీ 58 శాతానికి మించి జరగలేదు. కాలయాపన నేపథ్యంలో తొలిగా ప్రతిపాదించిన వ్యయం కు నేడు అదనంగా పెరిగిన మెటీరియల్ ధరల క్రమంలో రెండు రెట్లు అదనంగా వెచ్చించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది.

**హై లెవెల్ పూర్తి పై ఆనం హామీ**

సోమశిల జలాలను మెట్ట ప్రాంతాలకు తరలించి సాగు, త్రాగునీటి ఎద్దడి లేకుండా చేస్తానని గతంలో తాను ప్రారంభించిన పనులను మరలా ఎమ్మెల్యేగా గెలిచాక ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గం లో జరిగిన ప్రతి ఎన్నికల ప్రచారంలో ఆనం సంజీవరెడ్డి హై లెవెల్ కెనాల్ పనులను పున ప్రారంభిస్తానని ఆనం

మిగతా 3లో

# APPSC GROUP-II మెయిన్స్ యుద్ధంలో గెలవాలంటే...?

ఒక పెద్ద అవకాశం వచ్చింది. ఆ అవకాశాన్ని అందిపుచ్చుకోవటానికి లక్షలాదిగా పోటీ పడినారు. కానీ ఆ అరుదైన అవకాశం కొందరికే వచ్చింది. అది మన కష్టంవల్ల కావచ్చు లేదా కొంత అదృష్టం పనిచేసి ఉండొచ్చు. కనుకనే మనం ప్రిలిమ్స్ నుండి మెయిన్స్‌కి ఎంపిక కాగలిగాం. అంటే మనలో ప్రతిభ ఉందనీ, మనం బాగా చదివామని, ఇంకా ప్రిపరేషన్‌ని గట్టిగా, ప్రణాళికాబద్ధంగా చేసినట్టయితే మెయిన్స్‌ని కూడా క్లియర్ చేయగలమనే కాన్ఫిడెన్స్‌ను మీరు సంపాదించుకోగలిగారు. మీ చుట్టూ ఉన్నవారు మీరు మెయిన్స్‌కి ఎంపికయ్యారన్న వార్త చాలామందికి చేరవేసారు. దీనికి మీలో చాలా సంతోషం వేసింది. బయటపడకపోయినా ప్రిలిమ్స్ అయిందని లోలోపల అయినా మీరు సంతోష పడుతుంటారు.

**మనస్ఫూర్తిగా చదువుతున్నారా?**

సరే..! ప్రిలిమ్స్‌ని క్లియర్ చేసాం. మరి మెయిన్స్ రహదారిలో మనం ఎంతవరకు ప్రయాణించాము? ఎంత సబ్జెక్టుని పూర్తి చేయగలిగాము? రకరకాల ఆటంకాలను ఎలా అధిగమించుతున్నాము అనేది మీరు ఒక శాస్త్రవేత్తలాగా సూక్ష్మ పరిశీలన చేస్తున్నారా? సీరియస్‌గా ఉన్నారా? మనస్ఫూర్తిగా చదువుతున్నారా? కాలయాపన చేయడం లేదు కదా? జాగర్త. ఇలాంటి ప్రశ్నలను మీకు మీరే సంధించుకోవాలి. అల్లాడుతున్న సమాజాన్ని, కళ్ళనిండా నీళ్ళు నింపుకొని ఎవరో వస్తారు? ఏదో చేస్తారన్న జనాలకి సేవ చేసే అదృష్టాన్ని దేవుడు మీకు అధికారికంగా ఇవ్వబోతున్నారు. మీకు మీరు ఒక హిస్టరీని క్రియేట్ చేయడానికి రంగం సిద్ధమవుతోంది. అది గ్రూప్-2 జాబ్ సాధించగానే మొదలవుతుంది.

**గట్టిపోటీ ఐదువేల మందిలోనే ...**

నేను చాలాసార్లు చెప్పాను. గట్టిపోటీ ఐదువేల మందిలోనే ఉంటుంది. ఈ ఐదువేల మంది లక్ష్య సాధనకు అలుపెరగక శ్రమిస్తున్నారు. కాలాన్ని అస్సలు నిర్లక్ష్యం చేయటం లేదు. సృష్టి లేదా దేవుడు మనకిచ్చిన వరం కాలం. గతించిన కాలాన్ని కోట్లు పెట్టి వెనక్కు తేగలమా? అలాంటపుడు ప్రతిరోజు ఉచితంగా మనకు కాలం వస్తుందంటే ఎంత సంతోషపడాలి? ఎంతగా సద్వినియోగం చేసుకోవాలి? కాలాన్ని ఎంత జాగర్తగా వాడుకోవాలి? మీలో కొందరిలో ఉండొచ్చు.. 'ఆ కాలం ఉచితంగా వస్తుంది కదా!, ఏముందిలే! ' అని. అలా అనుకున్నపుడు నిన్న గతించిన కాలాన్ని తీసుకు రండి..!చూద్దాం!! కనుక కాలాన్ని నిరుపయోగం చేయకండి. మనం రాత్రి నిద్రపోయి, పొద్దున్నే లెగిచేసరికి ఒక ఫ్రెష్‌డే మనకొరకు ఎదురు చూస్తుంటుంది. ఆశ్చర్యం కదూ?! ఆ కాలం, సూర్యుడి ద్వారా మనకు ఏమి చెపుతుందో తెలుసా? "ప్లీజ్! ఈ రోజుని నిరుపయోగం చేయవద్దు. నీవు నీ జీవితంలో అద్భుతాలు చేయడానికి నేను మరో రోజు తెచ్చాను. నీవు ఎంత ఎదగాలనుకుంటావో అంత నేనిచ్చే 'రోజు' అనే రంగస్థలాన్ని ఉపయోగించుకో, అందనంత ఎత్తుకు ఎదుగు!' అని చెపుతున్నాడు సూరీడు.

**కాలం విలువ**

యూత్‌లో ఉన్నపుడు బహుశా మీకు కాలం విలువ తెలియకపోవచ్చు. ఒక కాన్సర్ పేషెంట్‌కి నీవు ఫలానా తేదీ లోపుగా చనిపోతావు అని ముందే తెలిసినపుడు అతనికున్న ఆ కొద్ది కాలాన్ని అతను ఎంతగా ఉపయోగించుకుంటాడు తెలుసా? ఆ కొద్దిరోజుల విలువ అతనికి బాగా తెలుసు. ఉదాహరణకు అక్కినేని నాగేశ్వరరావు గారికి ఓ సంవత్సరం ముందే కాన్సర్ అని తెలిసింది. ఆ సంవత్సరంలో వారు తమ జీవితంలో ఎవరిని కలవలేక పోయారో వారందరినీ కలిసారు. వారితో గడిపారు. ప్రతి ఆదివారం తన స్నేహితులను బంధువులను ఇంటికి పిలిపించుకొని మరీ లంచ్ ఏర్పాటు చేసి వారితో గడపడానికి ఇష్టపడేవారు.



కాన్సర్ కబళించే చివరి రోజుల్లో కూడా ఆయన తన కుమారుడు నాగార్జున మరియు మనవళ్ళతో కలసి 'మనం' సినిమా చేసారు. అందులో తన మనుమడు అక్కినేని అఖిల్‌ని ప్రేక్షకులకి పరిచయం చేసి చనిపోయారు. మీరు గమనించారా? చలికాలంలో రోడ్డు ప్రక్కన పెద్దపెద్ద గుమ్మడికాయలు కనబడతాయి. తీరా దీని చెట్టు ఎక్కడుంది? అని మీరు పరిశీలిస్తే అది ఎండిపోయి చనిపోయి ఉంటుంది. కానీ రెండు పెద్ద గుమ్మడికాయలను జనాల కొరకు వదిలేసి అది వెళ్ళిపోతుంది. కాలం మహిమ అలాంటిది.

మరొక ఉదాహరణ చెపుతాను. సర్దార్ భగత్‌సింగ్ దేశం కొరకు లాహోర్ జైలులో ఉన్నారు. అతనిపై రకరకాల కేసులు పెట్టి బ్రిటీష్‌వారు జైలులో బంధించారు. అంతేకాదు, 1931 మార్చి 23న ఉరిశిక్ష అని కూడా భగత్‌సింగ్‌కి చెప్పేసారు. అప్పుడు ఆయన మానసిక స్థితి ఎలా ఉండాలి? తను అసువులు బాయడానికి ఉన్నది కొద్ది నెలలే. మరి ఈ కొద్ది నెలల్లో ఏం చేయాలి? కాలం విలువ గుర్తించిన భగత్‌సింగ్ జైలులో పురుగులు లేని సరైన ఆహారం కొరకు ఆందోళన చేసారు. అంతేకాదు, తాను చదవాల్సిన పుస్తకాలను రాత్రి పగలు చదివారు. రాత్రులు నిద్రపోకుండా భారతదేశాన్ని బ్రిటీష్ చెరనుండి ఎలా వదిలించాలా అని ఆలోచించేవారు. గట్టిగా ఊపిరి తీసుకొని వదిలేవారు. సన్నగా దగ్గేవారు. ఎంతసేపటికినీ ఉన్న కొద్ది కాలాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకొనేవారు. చనిపోయే ముందు మన దేశం గురించి భగత్‌సింగ్ ఆలోచించినంతగా ఎవరూ ఆలోచించి ఉండరు. పాపం భగత్‌సింగ్‌ది పసి హృదయం. 1907లో జన్మించిన తాను 1931కి బలవంతంగా బ్రిటీషర్స్ చేతిలో అదీ కూడా దేశం కొరకు చనిపోవాల్సి వచ్చింది. కేవలం 24 సంవత్సరాల పసిప్రాయం. ఉరితాడును ముద్దు పెట్టుకొని మళ్ళీ మరోజన్మ అంటూ ఉంటే భారతదేశంలోనే పుట్టి భారతదేశం కొరకు ఇలానే మళ్ళీ చనిపోవాలి అంటూ చెప్పి ఊపిరి వదిలేసారు భగత్‌సింగ్. తనకు దొరికిన కొద్ది కాలాన్ని అతను ఎంతో బాగా ఉపయోగించుకున్నారు కనుకనే అతని అచంచల దేశభక్తిని ఈ రోజుకి కూడా భారతావని గుర్తుంచుకున్నది. మళ్ళీ భగత్‌సింగ్ కనపడితే అతని కాళ్ళను కన్నీళ్ళతో కడగాలని, అతను వంద సంవత్సరాలు పరిపూర్ణ ఆయుష్షుతో బ్రతకాలని కోరుకుంటున్నది.

కనుక గ్రూప్-2 మెయిన్స్‌కి ప్రిపేరవుతున్న మీరు కాలం విలువ తెలుసుకోవాలి. ఏదో గాలివాటంలో గ్రూప్-2 మెయిన్స్‌కి సెలక్ట్ అయినాడు అని కాక, అలా అనేవాళ్ళ నోళ్ళు మూయించాలంటే మీ ముందున్న కాలాన్ని అసలు క్షణం కూడా నిరుపయోగం చేయవద్దు. మెయిన్స్‌కి ఎంపిక అయి కూడా చాలా మంది ఆ... ఏముందిలే?! అపుడు చూద్దాంలే! ఒక నెల చదివితే సరిపోతుందిలే! అనుకుంటూ చాలా చాలా నిర్లక్ష్యం చేస్తున్నారు. లక్షల మందిలో మీకు మెయిన్స్ వచ్చింది. అది గాలివాటం కాదు, మీరు సబ్జెక్టులో చూపించిన దమ్ము. దానిని నిర్లక్ష్యం చేయకండి.

ఇంకోవిషయం మీకు చెప్పమంటారా? ప్రిలిమ్స్ రావటానికి ముందే, పాపం మెయిన్స్ రెండు పేపర్లు బాగా బాగా చదివి పెట్టుకొని తృటిలో ప్రిలిమ్స్ చేజార్చుకుని బాధపడుతున్న వారు ఎందరో ఉన్నారు. వారు నాకు ఫోన్ చేసి ఎంత బాధ పడుతున్నారో తెలుసా? పాపం కన్నీళ్ళు పెట్టుకుంటున్నారు. ఎంతగా అంటే గుండెలు బరువెక్కేలాగా! వారికి నేను చెపుతున్నది ఏమిటి? "బాధపడకండి, వచ్చే ఆరు నెలల్లో మరో గ్రూప్-2 నోటిఫికేషన్ వస్తుంది. వచ్చే ప్రభుత్వం ఇస్తుంది. మీ కొరకు కాలం ఏదయినా చేయిస్తుంది. కొద్దిగా కన్నీళ్ళు తుడుచుకొని ధైర్యంగా ఉండండి....ప్లీజ్" అని చెపుతున్నా.

**అలసత్వాన్ని వదిలేయండి..**

ఈ ఆర్టికల్ చదివి అయినా సరే, మీలోని అలసత్వాన్ని వదిలేయండి. లేచి నిలబడండి. మీకు అర్ధం కావటం లేదా ? మీరు ప్రిలిమ్స్ పాసయ్యారు. మరి మెయిన్స్ ప్రిపరేషన్‌ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? మీ కొరకే కదా! నేను 1:100 రేషియోని ప్రయత్నం చేసి ఆ రేషియోని తెచ్చింది? మరీ మరీ చెపుతున్నాను మెయిన్స్ ప్రిపరేషన్ గట్టిగా చేయండి. ఇప్పుడు మీరు చేస్తున్న ప్రిపరేషన్ చాలదు. ఇక ఎన్నికలు అయిపోయాయా, ఇక మిగిలింది మీ పరీక్షనే. మెయిన్స్ వాయిదా? పడుద్దా లేదా? అనేది తరువాత సంగతి. మీకున్న ఈ కొద్ది కాలాన్ని చక్కగా సద్వినియోగం చేసుకోండి.

నేను రెండు మూడు చోట్ల చూసాను. ఎన్నికల డ్యూటీల్లో ఉన్న ఇద్దరు ముగ్గురు కానిస్టేబుల్స్ ఆ డ్యూటీలో ఉండే ఎర్రటి ఎండలో నీడ తగిలీ తగలని చెట్ల కింద ఒకపక్క డ్యూటీ చేస్తూనే మరోపక్క సమయం దొరికినప్పుడల్లా ప్రిపేరవుతున్నారు. మరి ఏ డ్యూటీ లేకుండా మెయిన్స్ ప్రిపరేషన్ మీద కూర్చున్న మీరు స్టడీ సెంటర్లలోనో, చల్లటి ఇళ్ళల్లోనో ఉండి మరెంతగా చదవాలి? ఒకసారి ఆలోచించండి.

**జీవితం అనేది నిరంతర యుద్ధము.**
**ఆ యుద్ధంలో పోరాటాలుంటాయి,పౌరుషాలుంటాయి.**
**ప్రాణాలుంటాయి,**
**కన్నీళ్ళుంటాయి...**
**కానీ లక్ష్యం ఏమిటి?**
**యుద్ధంలో గెలవడం.....!**
**థాంక్యూ!**



హిస్టరీ రఫీ సార్,
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9848827238

## గ్రూప్-2 మెయిన్స్ ఎ.పి. ప్రి హిస్టరీ

**1. మెసోలిథిక్ కాలంలో కనుగొనబడిన రాతి పనిముట్లు సాధారణంగా చిన్నవి మరియు వీటిని ఏమి అంటారు?**

1. బైఫేస్ 2 మైక్రోబ్లేడ్
3. మైక్రోలిత్స్
4. పైన పేర్కొన్న వాటిలో ఒకటి కంటే ఎక్కువ

**2. క్రింది వాటిలో ప్రారంభ భారతీయ పురావస్తు శాస్త్రంలో ప్రధానకాలాల యొక్క సరైన కాలక్రమం ఏది?**

ఎ. ప్రాచీన శిలాయుగం బి. మెసోలిథిక్
సి. నియోలిథిక్ డి. హరప్పా నాగరికత

1. సి,బి,ఎ,డి 2. ఎ,బి,సి,డి
3. ఎ,సి,బి,డి 4. ఎ,బి,సి,డి

**3. రాతియుగం యొక్క తరువాతి కాలంలో జంతువుల పెంపకాన్ని మొదటిసారి చూసింది ఏది?**

1. పాలియోలిథిక్ యుగం
2. చాల్కోలిథిక్ యుగం
3. నియోలిథిక్ యుగం
4. మెసోలిథిక్ యుగం

**4. ప్రాచీన శిలాయుగం (పాత రాతియుగం) ప్రజల ప్రధాన వృత్తి?**

1. వేటాడటం 2. వ్యవసాయం
3. పశుసంరక్షణ 4. చేపలు పట్టడం

**5. క్రింది ప్రకటనలను పరిశీలించండి**

1.జంతువుల పెంపకం మెసోలిథిక్ కాలంలో ప్రారంభమైనది.
2.తృణధాన్యాల సాగు మొదట నవీన శిలాయుగంలో ప్రారంభమైనది.
3.మెసోలిథిక్ కాలం యొక్క ప్రధాన లక్షణం పెద్దరాతి పనిముట్లు.

పై ప్రకటనలలో ఏది సరైనది/ఏవి సరైనవి?

1. 1 మాత్రమే 2. 1,3 మాత్రమే
3. 1, 2 మాత్రమే 4. 2, 3 మాత్రమే

**6. ఉత్పత్తి పిడుగు అనే పదం ఏ గుహలలో రాసి ఉన్నది?**

1. ఉండవల్లి గుహలు
2. అక్కన్న మాదన్న గుహలు
3. బేతంచర్ల గుహలు 4. బెలుం గుహలు

**7. బృహత్ శిలాయుగం కాలం నాటి వ్యవసాయ పద్ధతులలో సూచన చేసే అంశం ఈ క్రింది వానిలో ఏది?**

ఎ. ఇనుప నాగళ్ళు మరియు ఇనుప కొడవళ్ళు వాడడం
బి. పెంపుడు జంతువులను మచ్చిక చేసుకోవడం
సి. నదీతీరాల వద్ద తమ నివాసాలను ఏర్పాటు చేసుకోవడం

1. ఎ,బి 2. ఎ,బి,సి
3. ఎ,సి 4. సి,డి

**8. బృహత్ శిలాయుగం కాలం నాటి నివాసాల నిర్మాణాలలో సరికానిది గుర్తించండి?**

1. ఒకే ప్రణాళికతో కూడిన అండాకార, వృత్తాకార, దీర్ఘ చతురస్రాకారంలో నిర్మించిన ఇండ్లు.
2. బంకమట్టితో నిర్మాణం చేసిన గోడలు కలిగిన ఇండ్లు.
3. ఇనుముతో కూడిన పరిజ్ఞానం గల బహుళ అంతస్తుల ఇండ్లు
4. కలప స్తంభాలతో గడ్డితో నేసిన పూరి కప్పులుతో కూడిన ఇండ్లు.

**జవాబులు :**

1)3, 2)2, 3)4, 4)1, 5)3, 6)2, 7)2, 8)3

# కోవూరు నియోజకవర్గం

## కోవూరు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ప్రశాంతి రెడ్డి



**కోవూరు(మేజర్‌న్యూస్)**కోవూరు నియోజకవర్గ ప్రజానీకానికి తెలుగుదేశం మిత్రపక్ష జనసేన బిజెపి నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కోవూరు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాను ప్రత్యక్ష రాజకీయాలలోనికి ప్రవేశించిన అతి కొద్ది రోజులలోనే మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించారని అడుగడునా నా పట్ల ఆదరాభిమానాలు చూపించారు. బెదిరింపులకు భయపడకుండా ప్రలోభాలకు లొంగకుండా నా విజయమే లక్ష్యంగా పని చేశారన్నారు. మీ సొంత పనులు పక్కనపెట్టి మండే ఎండలను కూడా లెక్క చేయకుండా అక్కగా అమ్మగా మీరు నాపట్ల చూపించిన ప్రేమాభినాలు నేను ఎప్పటికి మరువలేనన్నారు. ఓటమి భయంతో ప్రత్యర్థులు రెచ్చగొట్టినా సమన్వయం పాటించి పోలింగ్ ప్రశాంతంగా జరపడంలో విజయం సాధించారన్నారు. నా విజయం మీ విజయం లా భావించి అహోరాత్రులు శ్రమించారన్నారు.మీ అందరి ఆశీర్వాదాలు దేవుడి ఆశీస్సులతో మనం గెలవబోతున్నామన్నారు. 45 రోజుల పాటు కోవూరు నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన తిరిగి కనీస మౌలిక సదుపాయాలు లేని దయనీయ పరిస్థితులు ప్రత్యక్షంగా చూసాక తన మనసు చెల్లించి పోయిందని గ్రామాల్లో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని సందర్భంగా ఆమె పేర్కొన్నారు

## ఆశల పల్లకిలో హై లెవెల్ కెనాల్

రామనారాయణరెడ్డి  పలుమార్లు హామీ ఇస్తూ వచ్చారు. వాస్తవ పరిస్థితులను గమనిస్తే ఈ ప్రాజెక్టు ప్రతిపాదనకు, అప్పటి ముఖ్య మంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నుంచి నిధుల మంజూరు, ఫేస్ వన్ క్రింద  పనుల అనుమతికి కాంగ్రెస్ మంత్రిగా ఉండిన ఆనం పాత్ర కీలకమనే చెప్పాలి. ఆ తరువాత మర్రిపాడు లో అప్పటి వైఎస్ఆర్సిపి పార్టీ ఐటీ మంత్రిగా మేకపాటి గౌతంరెడ్డి వర్చువల్ కార్యక్రమం  ఫేస్ 2 క్రింద మరికొన్ని ప్రాంతాలకు లబ్ధి చేకూరేలా ఈ ప్రాజెక్టు డిజైన్ ను మార్చి శంకుస్థాపన చేశారు. అయితే ఆ పనులు ప్రారంభానికి నోచుకున్న దాఖలాలే లేవు.

**శిధిలాస్థితిలో భారీ పరికరాలు**

ఈ మహోన్నత ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రముఖ కంపెనీ అయిన మెగా సంస్థ నిర్మాణ పనులను చేజిక్కించుకుంది. సోమశిల వద్ద భారీ పంప్ హౌస్ ను ఏర్పాటు చేసింది. అత్యధిక మెగా కెపాసిటీ కలిగిన జనరేటర్ లను,మోటార్లను, ఒక్కసారిగా రెండు టీఎంసీల నీటిని పంపిణీ చేయగల భారీ ఐరన్ పైపులను సిద్ధం చేసింది. నేడు గతంలో నిర్మించిన ప్రతి భారీ నిర్మాణాలు నిరుపయోగంగా ఉన్నాయి. ఐరన్ పరికరాలు తుప్పు పట్టి ముళ్ళ చెట్ల నడుమ దినంగా పడి ఉన్నాయి .కొన్ని చిన్న తరహా పరికరాలు దొంగలపాలు అయ్యాయి.హై లెవెల్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే మర్రిపాడు మండలానికి ఎక్కువ శాతం లబ్ధి చేకూరే అవకాశం ఉంది. అలాగే మరో కరువు మండలమైన వింజమూరుకు ఓ వరం కానున్నది.చెంతనే సోమశిల జలాశయం ఉన్నప్పటికీ సాగు తాగునీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న మెట్ట గ్రామాల ఇక్కట్లు తీరనున్నాయి.మొత్తానికి నాలుగు కరువు పీడిత మండలాలకు ఈ ప్రాజెక్టు సస్యశ్యామలం చేయనున్నది.

# నారాయణ సార్ విజయం పక్కా...



**- జూన్ 4న ఎన్డీఏ కూటమి ఏర్పాటు ఖాయమంటున్న తెలుగు తమ్ముళ్లు**

**- ఓటింగ్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ పొంగూరు నారాయణ**

**- అండగా ఉంటానని భరోసా**

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)** 2024 సార్వత్రిక ఎన్నికల్లో మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ విజయం పక్కా అని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి ప్రధాతకి భారీ మెజారిటీ కోసం ఎదురుచూస్తున్నారు. ఇందుకు ప్రధానంగా 2014 నుంచి 2019 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మంత్రిగా పని చేసిన నారాయణ... నెల్లూరు సిటీని అభివృద్ధి చేసేందుకు రూ. వేల కోట్ల నిధులు తీసుకురావడమే. అదే విధంగా 2019లో దొంగ ఓట్లతో వైసీపీ నాయకులు గెలిచారని...ఈ సారి అలాంటి తప్పు జరగకూడదన్న ఉద్దేశంతో... దొంగ ఓట్లపై పోరాటం చేశారు నారాయణ. ఓటర్ లిస్ట్ లో తప్పు జరిగితే...ఒప్పుకునే ప్రసక్తే లేదని...అది కింది స్థాయి అధికారైనా సరే...పై స్థాయి అధికారైనా సరే అంటూ హెచ్చరించారు నారాయణ. ఇలా ఓ పక్క అభివృద్ధి, మరో పక్క దొంగ ఓట్లపై భరతం పట్టడంతో...2024 ఎన్నికల్లో ఓటింగ్ శాతం బాగా పెరిగింది. మే 13న ఓటింగ్ లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పేరు పేరున నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. నాకు అండగా నిలిచిన వారందరికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు నారాయణ.

**విజయానికి కారణం ఇదే...**

డాక్టర్ పొంగూరు నారాయణ 2014 - 2019 మధ్యకాలంలో తెలుగుదేశంప్రభుత్వ హయంలో మంత్రిగా ఉన్న సమయంలో నిలువ నీడలేని వేలాది మంది నెల్లూరు నగర పేదలకు అధునాతన సౌకర్యాలతో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి ఇచ్చారు. నగరంలో మురుగు నీటితో పాటు దోమల సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూగర్భ డ్రైనేజీ పనులకు శ్రీకారం చుట్టారు. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీటి సరఫరా కోసం వందల కోట్ల రూపాయల ఖర్చుతో కొత్త పైపులైను ఏర్పాటు చేశారు. గతుకుల రోడ్ల మరమ్మతుల కోసం కోట్ల రూపాయలు వెచ్చించారు. అంగన్వాడీ కేంద్రాల రూపురేఖలు మార్చారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రారంభించారు. సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి అధునాతనంగా తీర్చిదిద్దారు. కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీపడే స్థాయికి వాటిని చేర్చారు. నగరంలో ఎంతో సుందరీకరణ పనులు, ఏసీ బస్‌స్టాండ్‌లు, నెక్లెస్‌రోడ్డు, బారాషహీద్‌దర్గా అభివృద్ధి ఇలా చెప్పుకుంటూ ఎన్నోఎన్నెన్నో పనులను ప్రజల కోసం చేపట్టారు. వీటన్నింటి వెనుక అప్పటి మాజీ మంత్రి నారాయణ కృషి ఎంతో ఉంది.

**గెలిచేది మా మాస్టారే...**

మే 13న జరిగే ఎన్నికలు తరువాత...టీడీపీ నేతలు ముందస్తు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అదే విధంగా ముఖ్య నేతలు మీడియా సమావేశం నిర్వహించి...2024 జూన్ 4న రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి రావడం తథ్యమని...మా నారాయణ మాస్టార్...లక్ష మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఓటింగ్ శాతం కూడా పెరిగిందని...ప్రజలందరూ ఈ సారి అభివృద్ధి ప్రధాతకే పట్టం కట్టనున్నారని ఆ పార్టీ నేతలు, నాయకులు చెబుతున్నారు.

**ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు - డాక్టర్ పొంగూరు నారాయణ**

ఎన్నికల సమరంలో నా విజయం కోసం ప్రతి నిత్యం కష్టపడి పని చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు పేరుపేరున ధన్యవాదాలు.. నెల్లూరు సిటీ నియోజకవర్గ ఓటరు మహాశ్రయులకు కృతజ్ఞతలు.మిత్రపక్షపార్టీలైన బీజేపీ, జనసేన పార్టీలకు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ప్రజలందరి ఆశీర్వాదంతో భారీ ఆధిక్యతతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రానుంది. నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట ముఖ్యమంత్రిగా ప్రజాకూటమి ప్రభుత్వం రాబోతుంది. జరిగిన ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు అండగా ఉంటానని, రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతో పాటు మీ కష్టసుఖాలలో తోడుగా ఉంటానని తెలియజేస్తున్నాను. నాకు అండగా నిలిచిన పాత్రికేయ సోదర సోదరీ మణులకు నా హృదయపూర్వక ధన్యవాదములు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు అఖండ విజయాన్ని అందించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి మరోసారి పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

# రాష్ట్రంలో రాబోయేది ఎన్.డి.ఎ. ప్రభుత్వమే

**-కూటమికి 130 కి పైగా సీట్లు వస్తాయని అన్ని సర్వేలు తేల్చాయి**

**- పోలీసుల తీరు ఇప్పటికీ మారలేదు**

**- జూన్ 4 వరకు ఈవీఎమ్ ల రక్షణ బాధ్యత పోలీసులదే**

**- వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఉప్పెన లా తరలి వచ్చిన జిల్లా ఓటర్లకు కృతజ్ఞతలు**

**- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర**

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)**రాష్ట్రంలో రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమేనని, కూటమికి 130కి పైగా వస్తాయని అన్ని సర్వేలు తేల్చాయని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. బుధవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ  స్ట్రాంగ్ రూమ్ దగ్గర పోటీ చేసిన అభ్యర్థి వెళ్ళాలన్నా ఎన్నికల చీఫ్ ఏజెంట్ వెళ్ళాలన్నా వంద నిబంధనలు చెప్పే అధికారులు వందలాది మంది వైసీపీ గూండాలు రాడ్లు, సమ్మెటలు తీసుకుని తిరుగుతుంటే ఏం చేస్తున్నారని ధ్వజమెత్తారు.ఎన్నికల కమీషన్ పరిధిలో పని చేస్తున్నామనే కనీస భయం అధికారుల్లో లేదని, చంద్రగిరి స్ట్రాంగ్ రూమ్ దగ్గర భీభత్సం సృష్టించేందుకు వచ్చిన వైసీపీ గూండాలను పోలీసులు ఎందుకు అడ్డుకోలేక పోయారని విమర్శించారు. బాధ్యత గల ఎస్పీ హెూదాలో రక్షణ కల్పించాల్సిన అధికారి అదొక చిన్న సంఘటన అని నాని సంయమనం పాటించాలని చెప్పి చేతులు దులుపుకుంటున్నారన్నారు.గూడూరు లోని పోలింగ్ బూత్ లో అభ్యర్థి మేరిగ మురళి, వైసిపి నేత నరేంద్ర రెడ్డి ల సూచన తో ఎస్సై రామచంద్రా రెడ్డి అనే



నాయకుడి ని కొట్టడమే కాక తిరిగి వైసీపీ వారికి అప్పగించడం హేయమైన చర్య అన్నారు. ఎన్.డి.ఎ. కూటమి గూడూరు అసెంబ్లీ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ పై చిల్లకూరు లో వైసీపీ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడి చేస్తే కేసు నమోదు కు సైతం పోలీసులు వెనకడుగు వేశారన్నారు.ఎస్ ఐ అంజిరెడ్డి, సీఐ వేణుగోపాల్ రెడ్డి, డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి లు పోలీసు యూనిఫాం వేసుకున్న వైసీపీ కార్యకర్తల పని చేస్తున్నారన్నారు.

పోటీ లో ఉన్న కూటమి అభ్యర్థి గెలుపు కోసం అవిశ్రాంతంగా శ్రమించిన జనసేన, భారతీయ జనతా పార్టీ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. వైసీపీ పాలన తో విసిగిపోయి, చంద్రబాబు నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసరమని భావించి యువత, మహిళలు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి ఓటు వేశారని, గత ఐదేళ్లు భయాందోళనలతో పని చేసిన అధికారులు ఇప్పుడు ఒక బాధ్యతగా వ్యవహరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం శ్రమించారన్నారు. ఎన్ డి ఎ కూటమికి దాదాపు 130 సీట్లు రాబోతున్నాయి. ఎన్నికలకు ముందు వై నాట్ 175 అని చెప్పుకున్న వైసీపీ ఇప్పుడు కనీసం 75 సీట్లు వస్తాయని చెప్పుకునేందుకు వెనుకాడుతోందని రవిచంద్ర తెలిపారు. సమావేశంలో పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, డాక్టర్ జెడ్ శివప్రసాద్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ఎవరిధీమావారిదే

## -18రోజులూ ఉత్కంఠే

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయావకాశాలపై అటు అధికారపార్టీ, ఇటు ప్రతిపక్షపార్టీల శ్రేణుల్లో ఎవరిధీమా వారిదేగా కన్పిస్తోంది. ఆయా పార్టీలవారిని ఎవరిని పలకరించినా మున్సిపాలిటీ, మండలాలవారీగా తమకు మేజారిటీ అంటే కాదు తమకే అంటూ ఇరువర్గాలవారు చెబుతూ విజయావకాశాలపట్ల ధీమా, విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఈనియోజకవర్గంలో వైసిపి అభ్యర్థిగా స్థానిక ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పోటీచేయగా బిజెపి,తెలుగుదేశం,జనసేనల కూటమి తరపున టిడిపి అభ్యర్థిగా మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పోటీచేసిన విషయం తెల్సిందే. నియోజకవర్గంలో ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట, చేజర్ల, సంగం, మర్రిపాడు మండలాలున్నాయి. మొత్తం ఓటర్లు 2,15,401మంది కాగా సోమవారం జరిగిన పోలింగ్‌లో 1,79,829మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. 83.49శాతం పోలింగ్ నమోదైంది. గతంలో ఎన్నడూలేని విధంగా పోలింగ్ శాతం పెరగడం తమకంటే తమకే ప్రయోజనమని ఇరుపార్టీలవారు అభిప్రాయపడుతున్నారు. సంక్షేమపథకాలపట్ల ఆకర్షితులై అధికంగా పోలింగ్ జరిగిందని వైసిపి భావిస్తుంది. రాష్ట్రంలో ఐదేళ్ళపాలన అరాచకమని, అనేక సంక్షేమపథకాలు రద్దుచేశారని, ధరలు పెరిగాయని, ఈదపా చంద్రబాబునాయుడు ఇచ్చిన మ్యానిఫెస్టోహామీలపట్ల ఆకర్షితులయ్యారని, ప్రధానంగా గతంలో ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దాదాపు3600కోట్ల రూపాయలతో ప్రగతిని పరుగులుతీయించారని, అభివృద్ధిప్రదాతగా వ్యక్తిగత ప్రాధాన్యత కలిగి ఉండడం దాంతో అధికంగా ప్రజలు తెలుగుదేశంపట్ల ఆకర్షితులయ్యారని, అందుకే పోలింగ్ శాతం పెరిగిందని, ప్రజాదరణ బాగా ఉందని వారు భావిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నివర్గాలకు అమలుచేసిన సంక్షేమపథకాలు, సంస్కరణలు, వ్యవస్థలు, తదితరాలతోపాటు రెండేళ్ళ క్రితం ఎమ్మెల్యేగా ఎన్నికైన మేకపాటి విక్రమ్‌రెడ్డి అధికంగా ప్రజాక్షేత్రంలో ఉండడం, తదితర కారణాలతో ప్రజాదరణ తమకే ఉందని వారు భావిస్తున్నారు. విజయావకాశాలపై ఇరుపార్టీలు ధీమాగా ఉండగా మరో 18రోజులకు ఈ ఉత్కంఠతకు తెరపడనుంది. అప్పటిదాకా ఈ అంచనాలు, లెక్కలు, దీమాలు, చర్చలు సాగాల్సిందే.

# ఆత్మకూరులో ఘనంగా డాక్టర్ "చిల్లూరు" జన్మదినోత్సవ వేడుకలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు, మండల వైసిపి నాయకులు, ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య జన్మదినోత్సవ వేడుకలను బుధవారం కుటుంబసభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. తొలుత ఆయన సతీమణి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరెక్టర్ చిల్లూరు మంజూషా జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు డాక్టర్ చిల్లూరును శాలువాతో సన్మానించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ ఆదిశేషయ్య జన్యదినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. పలువురు నాయకులు, అభిమానులు తదితరులు జన్మదినోత్సవ కేక్‌ను కట్‌చేయించి ఆయనకు తినిపించి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమారర్రెడ్డి, నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, కోర్శిపాటి కిషోర్‌రెడ్డి తదితరులు ఆయనకు జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు డాక్టర్ ఆదిశేషయ్యను శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో సన్మానించి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ చిల్లూరు నిండునూరేళ్ళపాటు సుఖసంతోషాలతో , ఆనందోత్సాహాలతో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని, రాజకీయంగా ఎదగాలని,ఉన్నతపదవులు పొందాలని వారంతా ఆకాంక్షించారు. ఆయన స్వగృహంలో కోలాహలంగా ఆయన జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించగా తన స్వంత హాస్పిటల్‌లో కూడా సిబ్బంది, అభిమానులు డాక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# స్టేడియం పనులకు మోక్షం కలిగేనా...

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో, మండలంలోని గ్రామాల్లో సరైన ఆటస్థల మైదానాలు లేకపోవడం, ఉన్నచోట కంపచెట్లతో నిండి ఉంటుండడంతో ఆటలు, క్రీడలకు ప్రోత్సాహం కరువైందని పలువురు యువత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఏదేని క్రీడాపోటీల సమయంలో మాత్రం ఆటలు,క్రాడలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకు తమవంతుగా కృషి చేస్తామని చెబుతుంటారు. మళ్ళీ ఆ విషయం గురించి ఎక్కడైనా ప్రస్తావించడం కానీ, ప్రయత్నించిన దాఖలాలు కానరావు. ఆత్మకూరు పట్టణం విస్తరించాక ఎక్కడైనా యువత ఆటలాడుకోవాలంటూ కేవలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆటమైదానం తప్ప మర్కెడా లేదు. ఈ మైదానం ఆటలు, క్రీడలు, వాకింగ్, సభలు, సమావేశాలు తదితరాలన్నింటికి వినియోగించుకుంటుంటారు. ఇది తప్ప మిగతా ప్రభుత్వ, ప్రవేటు ఉన్నత పాఠశాలలకుగాని, కాలేజిలకుగాని ఆటస్థల మైదానాలు లేవు. ఉన్నా ఆటలాడించే పరిస్థితి కూడా లేనట్లుంది. గ్రామాల్లో కూడా ఎక్కడైనా కాసింత జాగా కన్పిస్తే యువత అక్కడ చెట్టుపుట్టల మధ్య క్రికెట్ ఆడుతూ కన్పిస్తుంటారు. గతంలో ఆత్మకూరులో క్రీడామైదానం నిర్మాణానికి దాదాపు 1కోటి రూపాయలు కేటాయించగా చాలా కాలం పనులు ప్రారంభించకపోగా ఎట్టకేలకు బైపాస్‌రోడ్డు ఏరియాలో పనులు చేపట్టి



కొంతమేరకు జరిగి అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నిధులు విడుదల కానందున ఈపనులు నిలిచిపోయాయని చెబుతున్నారు. ఆటలు, క్రాడలు బహుళప్రయోజనకరం, వాటిని తప్పకుండా ప్రోత్సహిస్తాం అని ఆత్మకూరులో చిన్నా,పెద్దా నాయకులు చెబుతుంటారే కానీ అలాంటి ప్రయత్నాలు చేసిన దాఖలాలు మాత్రం శూన్యం. గతంలో ఆర్థికశాఖామంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి చొరవతో అప్పట్లో స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కానీ ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయనందున పనులు నిలిచిపోయాయయని చెబుతున్నారు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకుంటారేమో చూడాల్సి ఉంది.

# ఆత్మకూరు నియోజకవర్గం

## ఆటోను ఢీ కొట్టిన టాటా మ్యాజిక్... డ్రైవర్ మృతి



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ఆటోను వేగంగా వచ్చి టాటా మ్యాజిక్ ఢీకొట్టడంతో డ్రైవర్ మృతిచెందిన సంఘటన అనంతసాగరం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు బద్వేల్ నుంచి అనంతసాగరం కు టాటా మ్యాజిక్ హైవేపై వస్తు ముస్తాపురం వద్ద ఆటోను ఢీ కొట్టింది. ఘటనలో ఆటో డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకునీ సంఘటన స్థలానికి చేరుకున్న సోమశిల పోలీసులు 108 వాహనం ద్వారా క్షతగాత్రుని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే మార్గమధ్యంలోనే ఆటో డ్రైవర్ నల్లగొట్ల మల్లెం కొండయ్య (36) మృతి చెందాడు. మృతుడు ముస్తాపురం గ్రామానికి చెందిన వ్యక్తి. సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

## దాడికిపాల్పడినవారిపై చర్యలు తీసుకోవాలి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** పోలింగ్ సందర్భంగా తన భర్తపై, తనపై దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆత్మకూరులోని మున్సిపల్ కౌన్సిలర్ , న్యాయవాది టి.తిరుపతమ్మ కోరారు. ఆమె తన భర్త వెంకటేశ్వర్లుతో కలిసి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 13వవార్డులో అసెంబ్లీఎన్నికల పర్యవేక్షణలో ఉన్న తన భర్త, వైసిపి నాయకుడు వెంకటేశ్వర్లును తమ ప్రాంతానికి చెందిన కొందరు అసభ్యపదజాలంతో దూషించడంతోపాటు దాడికి పాల్పడ్డారని తిరుపతమ్మ పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎన్నికల ఏజెంట్‌గా ఉన్న తన భర్తపై వేము బాలచెన్నయ్య, ఆయన కుమారుడు, మరికొందరు తనభర్తను బూతులు తిట్టారని, రాయితో దాడి చేశారని ఆమె పేర్కొన్నారు. అక్కడికెళ్ళిన తనపై కూడా అసభ్యపదజాలంతో దూషణలు చేశారని ఆమె తెలిపారు. ప్రజలపక్షాన ప్రజలపక్షాన న్యాయం కోసం పోరాడే న్యాయవాదిగా ఉన్న తనపై కూడా దూషణలు చేశారని, నాయకుడుగా ఉన్న తన భర్తపై దాడి చేశారని, ఈవిషయమై పోలీసులకు ఫిర్యాదు చేశానని ఆమె పేర్కొన్నారు. పోలీసులు కేసునమోదు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతమ్మ కోరారు.

# ఉదయగిరి నియోజకవర్గం

# కాకర్ల సురేష్ కు అభినందనల వెల్లువ

## ఓటర్ మహాశయులకు కృతజ్ఞతలు తెలిపిన దేశం నేతలు



**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా జరిగేందుకు సహకరించిన ఓటర్ మహాశయులకు తెలుగుదేశం మండల శాఖ కృతజ్ఞతలు తెలియజేసింది దేశం మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్ల వెంకటేశ్వర్లు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి ఒక ప్రకటన లో హర్షం వ్యక్తం చేస్తూ సార్వత్రిక ఎన్నికలు ప్రజల స్వచ్ఛందంగా నిర్భయంగా తన ఓటును వినియోగించుకున్నారని నిజమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనంగా ఈ ఎన్నికలు జరిగినట్లు వారు పేర్కొన్నారు ఏ ఎన్నికల్లో ఎప్పుడు జరిగినా సజావుగా ప్రశాంతంగా జరిగితే అందరికీ క్షేమకరంగా ఉంటుందని ఇందుకు సహకరించిన మండల అధికారులు ఎన్నికల అధికారులకు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు

## ఉదయగిరి నియోజకవర్గం ఓటింగ్ సరళి

**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధికంగా ఓటింగ్ శాతం పెరిగింది జలదంకిమండలంలో 85.95% అత్యధికంగా నమోదు కాగా సీతారాంపురం మండలంలో 76.80% అత్యల్పంగా నమోదయింది నియోజకవర్గంలో 81.92% ఓటింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు 2019 ఎన్నికల్లో 77 శాతం పోలుకాగా 2024లో వలస ఓట్ల ప్రభావం ఎక్కువగా చూపింది నియోజకవర్గంలో వలస ఓట్లు 25 నుంచి 35 వేల లోపు ఓట్లు పోలైనట్లు దాదాపుగా 200 బస్సులు 500 కార్లు పైగా నియోజకవర్గంలో వలస ఓట్ల ప్రభావం ఎక్కువగా చూపింది వలస ఓట్లు ఎవరికైతే ఎక్కువగా ఫాలో అవుతాయో విజయ అవకాశాలు వారి వైపే ముగ్గు చూపుతాయని విశ్లేషకులు పేర్కొన్నారు

## వి. ఎస్ .యు కళాశాల నూతన ప్రిన్సిపల్ కు అభినందనలు.



**నెల్లూరు ఎడ్యుకేషన్ న్యూస్ మే 15:**విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాల నూతన ప్రిన్సిపల్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య సి.హెచ్ విజయ ని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేషన్ సభ్యులు వారిని కలిసి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మన విశ్వవిద్యాలయానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి జీ.ఎం సుందరవల్లి ఆధ్వర్యంలో సాధించుకున్న న్యాక్ ఏ గ్రేడును దృష్టిలో ఉంచుకొని మనమందరం కలిసి పనిచేసి భవిష్యత్తులో విశ్వవిద్యాలయానికి, విశ్వవిద్యాలయ అధికారులకు మంచి పేరును తీసుకొద్దామని తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ కళాశాల సంబంధించిన అన్ని విషయాలలో తమ వంతు సహకారం అందిస్తామని ఆ సంఘం అధ్యక్షులు డాక్టర్ బి. వి సుబ్బారెడ్డి తెలిపారు













## ఉదయగిరి మనదే అధికారం మనదే..!

**కలిగిరి ( మేజర్ న్యూస్ )**ఉదయగిరి నియోజకవర్గం లోని ఎనిమిది మండలాల నుండి టిడిపి నాయకులు వింజమూరు పంచాయతీ పరిధిలోని బొమ్మ రాజు చెరువు సమీపంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకొని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ కు అభినందనలు తెలియజేస్తున్నారు. ఉదయగిరి కోటపై దాదాపు 25 వేల మెజారిటీతో తెలుగుదేశం జెండా ఎగరబోతుందని భరోసా కల్పిస్తున్నారు. ఎనిమిది మండలాల్లో ఉదయగిరి మినహాయించి అన్ని మండలాల్లో టిడిపి విజయం సాధిస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరిలో కూడా స్వల్ప మెజార్టీ వైసీపీకి వచ్చే అవకాశం ఉందని, విశ్లేషణ చేస్తున్నారు. పార్టీ కార్యాలయంలో నాయకులు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో కాకర్ల సురేష్ గారిని ఘనంగా సన్మానిస్తున్నారు. జూన్ నాలుగవ తేదీ సంబరాలు చేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. 120 సీట్లు పైబడి తెలుగుదేశం అధికారంలోకి వస్తుందని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు చేరువ చేయనున్నట్లు తెలిపారు. కాకర్ల సురేష్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే, ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని, ఉదయగిరిని సిరుల గిరిగా చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు ఉన్నారు.

# నా విజయం కోసం శ్రమించిన ప్రతి ఒక్కరిని గుర్తుపెట్టుకుంటా

### .. ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### .... భారీ మెజారిటీ అందిస్తున్నందుకు ప్రతిగా మరింత సేవ చేస్తా

**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల రణరంగంలో తన విజయం కోసం చెమటోడ్చి పనిచేసిన టిడిపి మిత్రపక్ష బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శ్రేయోభిలాషులకు టిడిపి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు .ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతోందని చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కాబోతున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి మీ కష్టసుఖాలలో అండగా ఉంటానని తెలియ జేశారు. అన్ని వేళలా నాకు అండగా నిలిచిన పాత్రికేయ సోదర సోదరీ మణులకు ఈ సందర్భంగా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ చేస్తున్నారని



ఆ ప్రకటనలో వివరించారు. నెల్లూరు జిల్లా ప్రజల తనపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన వివరించారు

# కావలి నియోజకవర్గం

## 61వ సారి రక్తదానం చేసిన ఆర్టీసీ ఉద్యోగి రవికుమార్.



**కావలి: మేజర్ న్యూస్** కావలిఏపియస్ ఆర్టీసీ, డిపోలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కొర్ల రవికుమార్ రెడ్ క్రాస్ రక్తకేంద్రంలో 61వ సారి రక్తదానం చేసారు. గత 30 సంవత్సరాలనుండి రవికుమార్ క్రమబద్ధంగా సంవత్సరానికి రెండు, మూడు సార్లు రక్తదానం చేస్తూ,నేత్రదాన ఆవశ్యకతను ప్రచారం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ నుండి రెడ్ క్రాస్ పురస్కారాన్ని అందుకున్నారు. అంతేకాక పేద విద్యార్థులకు సులభరీతిలో ఆంగ్ల బాషను నేర్చుకునేందుకు పలు హైస్కూళ్లలో ఇంగ్లీష్ గ్రామర్ పుస్తకాలను పంపిణి చేస్తుంటారు. ఈరోజు 61వ సారి రక్తదానం చేసిన రవికుమార్ ను, 6వ సారి రక్తదానం చేసిన అతని కుమారుడు కొర్ల వెంకట చిరంజీవిని కావలి ఆర్టీసీ డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, సూపరింటెండెంట్ గంగు విజయకుమారి, రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్, రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, రక్తకేంద్రం సిబ్బంది అభినందించారు.

## కావ్య కు అభినందనలు తెలిపిన ఆర్యవైశ్యులు.



**కావలి మేజర్ న్యూస్ :**కావలి పట్టణంలో మొన్న జరిగిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మరియు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపులో కీలక పాత్ర వహించిన ఆర్యవైశ్యులు బుధవారం కావ్య నివాసానికి వెళ్లి ఆయనకు ముందుగానే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం కావ్య మాట్లాడుతూ, మీరు మమ్మల్ని ఆశీర్వదించినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నామని ఏ అవసరం వచ్చినప్పటికీ మీకు నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. కావలి నియోజకవర్గంలో అరాచక పాలనకు స్వస్తి పలికి నూతన మార్పును కోరిన కావలి పట్టణ ప్రజలకు నాకు ఓటు వేసిన పట్టణం ప్రతి ఒక్కరికి కూడా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తా.



### పట్టణ ప్రజల కోరికకు అనుగుణంగా నడుచుకుంటా.

### ప్రజలందరికీ రుణపడి ఉంటా. కావ్య.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో కావలి నియోజకవర్గం ఎన్డీఏఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి స్థానిక ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు, కావలి పట్టణ ప్రజలకు నన్ను ఆశీర్వదించి నా గెలుపుకు కారణమై, ఎండన అయినప్పటికీ కూడా నియోజకవర్గంలోనే ప్రతి ఉద్యోగి, ప్రతి మహిళ, ప్రతి రైతు, కర్షకుడు, శ్రామికుడు క్యూలో నిలబడి నాకు ఓట్లు వేసి నన్ను ఆశీర్వదించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కావలి అభివృద్ధి సాధించాలని దృఢ సంకల్పంతో ప్రజలు ముందుకు వచ్చారని టిడిపిని ఆశీర్వదించారని తెలిపారు. పోలింగ్ రోజున వైసిపి నాయకులు కార్యకర్తలు పోలింగ్ స్టేషన్ వద్దకు వచ్చి ఉద్రిక్తత వాతావరణం సృష్టించారని, పోలింగ్కు ఉన్నత స్థాయి కుటుంబాలు వచ్చే పరిస్థితులు లేకుండా చేశారని తెలిపారు. అలాగే బీరంగుంట, అల్లూరు, ముసునూరులలో కార్యకర్తలు నాయకులపై దాడులు చేయడం జరిగిందన్నారు. హై క్లాస్ ఫ్యామిలీస్ పోలింగకి వస్తారు అని తెలిసి పోలింగ్ జరగకుండా ఆపాలని ఎన్నో కుట్రలు కుతంత్రాలు జరిగాయని వైసీపీ నాయకులు ఎన్ని యుక్తులు, కుయుక్తులు పన్నినప్పటికీ టిడిపిని ప్రజలు ఆశీర్వదించారని కావలికి సేవ చేసే భాగ్యం నాకు కల్పించారని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి ప్రమాణ స్వీకారం చేసిన మూడో రోజున కావలి పట్టణంలో తుమ్మలపెంట రోడ్డును ప్రభుత్వం అలాట్మెంట్ ఇచ్చేంతవరకు నేనే ముందుగా ఉండి ఆ రోడ్డుకి శంకుస్థాపన చేసి పూర్తిచేసి, దాదాపు 30 వేల మంది తిరిగే రోడ్డుని పునర్దిస్తామని ఇది నా మొదటి అభివృద్ధి పని అని వారు తెలిపారు. అంతేకాకుండా కావలి పట్టణంలో జరుగుతున్న అనధికారిక కార్యకలాపాలు గంజాయి ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలను తరిమికొట్టడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తీసుకుంటామని వారు తెలిపారు. కావలిని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నాకు సహకరించిన మీడియా మిత్రులు తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి కార్యకర్తలు నాయకులు అందరికీ కూడా ధన్యవాదాలు తెలిపారు. వారికి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కిషోర్ పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు నియోజకవర్గ పరిశీలకు దొడ్డ వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర కార్యదర్శులు మలిశెట్టి వెంకటేశ్వర్లు ,మొగిలి కల్లయ్య టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య మైనార్టీ నాయకులు దేవకుమార్ గుండ్లపల్లి శివాజీ, బీజేపీ నాయకులు భరత్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు.





**నెల్లూరు కల్చరల్ న్యూస్: మే 15:** నెల్లూరు జిల్లా లో ప్రముఖపుణ్యక్షేత్రమైన శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 16 నుండి 26 వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. పెన్నా నది ఒడ్డున, కొండ ప్రాంతంలో అందమైన ప్రకృతి సోయగాల నడుమ భక్తులకు పర్యాటకులకు ఆకర్షిస్తూ దర్శనం నిచ్చే లక్ష్మీనరసింహస్వామి కొలువు దీరిన ఈ ప్రదేశం ఓ అద్భుతం.

**స్థల పురాణం.**

నెల్లూరు నగరానికి 12 కిలోమీటర్ల దూరంలో పవిత్ర పినాకిని నది దక్షిణ తీరాన ప్రకృతి శోభతో ఆనందదాయకంగా కనిపించే వేదగిరి క్షేత్రం నరసింహ కొండపై శ్రీ ఆదిలక్ష్మి సమీతులై వెలసి ఉన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్నారు. 1500 సంవత్సరాల క్రితం పల్లవ రాజుల సింహ కారముగా నిర్మించబడిన ఆలయం ఉన్న గృహఏ గర్భాలయ నిర్మించబడింది. ఆంధ్రప్రదేశ్ లోనే నృసింహ క్షేత్రాలలో కల్లా జీవకల ఉట్టిపడే లా కనిపించే శిల్ప మూర్తులు క్షేత్రమిదే.. శ్రీ కశ్యప మహర్షి కి స్వామివారు వైకాస శుద్ధ చతుర్దశి స్వాతి నక్షత్రం నందు, సాయం సంధ్య సమయంలో అయినట్లు అప్పుడు కశ్యప మహర్షి శ్రీ స్వామివారిని దర్శించిన ఇచ్చినట్లుగా స్థల పురాణం చెప్పబడింది .ఆ విధంగానే ఇప్పటికీ భక్తులందరికీ జ్యోతి దర్శనం జరుగుతుంది స్థల పురాణం. కోరిన కోర్కెలు తీర్చేందుకు అభయ హస్తంతో భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకుని స్వామివారి కృప కటాక్షాలు పొందాలని ఆలయ అర్చకులు కోరుచున్నారు.

**వార్షిక బ్రహ్మోత్సవ వివరాలు:**

16 తేదీ రాత్రి 7 గంటలకు అంకురార్పణ. 17 ఉదయం 8 గంటలకు అంకురార్పణ 9 గంటలకు ధ్వజారోహణం రాత్రి 8 గంటలకు శేష వాహన సేవ. 18వ తేది ఉదయం 8 గంటలకు చప్పర ఉత్సవం రాత్రి 8 గంటలకు హంస వాహన సేవ. 19వ తేదీ ఉదయం 8 గంటలకు చప్పర ఉత్సవం రాత్రి 8 గంటలకు సింహ వాహన సేవ. 20వ తేదీ ఉదయం 9 గంటలకు చప్పర ఉత్సవం , సాయంత్రం 7 గంటలకు పూలంగి సేవ, రాత్రి 9 గంటలకు హనుమంత సేవ, 21వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు మోహిని ఉత్సవం, సాయంత్రం 6 గంటలకు అఖండ జ్యోతి, సాయంత్రం ఏడు గంటలకు మూలవర్లకు పూలంగి సేవ, రాత్రి ఒంటిగంటకు బంగారు గరుడ సేవ, 22వ తేదీ సాయంత్రం 6 గంటలకు పూలంగి సేవ సాయంత్రం ఏడు గంటలకు కళ్యాణ మహోత్సవం రాత్రి 12 గంటలకు గజవాహన సేవ. 23 ఉదయం 9 గంటలకు రథోత్సవం. 24వ తేదీ ఉదయం 8 గంటలకు చెప్పర ఉత్సవం, రాత్రి 8 గంటలకు అశ్వవాహన సేవ, 25 ఉదయం 9 గంటలకు తీర్థవాది (ఏడు కోనేరుల వద్ద) రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణం, 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ పుష్పయాగం రాత్రి 8 గంటలకు ఏకాంత సేవ. శ్రీ వేదగిరిపై జ్యోతి స్వరూపముగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి గిరి ప్రదక్షణ విశేష పుణ్యఫలం, శ్రీవారిని సేవించే క్రమంలో ఆరోగ్యం. దీర్ఘకాలిక అప్పుల బాధలు. సంతాన ప్రాప్తి. దుష్టశక్తుల నుండి రక్షణ. గ్రహ పీడ , లాంటి అనేక ఇబ్బందులలో తొలుగుతాయని భక్తుల నమ్మకం. ఓం నమో నరసింహాయ నమః అంటూ గిరి ప్రదక్షిణ గావించి స్వామివారికి ఇష్టమైన చెరుకు బెల్లం మీ శక్తి కొలది అందించి స్వామి వారి కృపకు కటాక్షాలు పొందుతారని భక్తులు విశ్వసిస్తారు. ఇంతటి ప్రాచుర్యం ఉన్న శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహ స్వామిని వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రతి ఒక్కరూ స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కార్యనిర్వహణ అధికారి గిరికృష్ణ తెలిపారు. రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహించామన్నారు బ్రహ్మోత్సవాలకు విచ్చేయు భక్తులకు నెల్లూరు నుండి ప్రత్యేక బస్సులు ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కార్యనిర్వాణాధికారి తెలిపారు.

# ప్రజాసమస్యలు పట్టించుకోని పాలకులు





### -బస్‌షెల్టర్లులేక అవస్థలు

### -ఎందుకీ నిర్లక్ష్యం ... ఎప్పటికి పరిష్కారం....

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రయాణీకులు బస్‌షెల్టర్లు లేక ఇబ్బందిపడుతుండగా వాటిని చిన్నసమస్యలుగా భావిస్తున్నారా, ఇలాంటి చిన్న సమస్యలను తాము పట్టించుకోవాల్సిన అవసరమా అని బావిస్తున్నారా , పాలకులు ఎలాభావిస్తున్నారో కానీ జనాల ఇబ్బందులు మాత్రం తీవ్రంగా ఉంటున్నాయి. ఆత్మకూరు పట్టణంలో, పరిసరాల్లో పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో ప్రమాణీకులు బస్సుల కోసం వేచిఉండేందుకు షెల్టర్లు లేక ఎండలో, వానలో నానా అవస్థలు పడుతున్నారు. అనాదిగా ఈసమస్యల గురించి పత్రికలు ఘోసిస్తున్నా ప్రజలుగీపెడుతున్నా ఎవరూ చెవికెక్కించుకోవడం లేదు. ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదుట, సోమశిల రోడ్డు సెంటర్‌లో, ఆంధ్రా ఇంజనీరింగ్‌కాలేజి వద్ద, ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డువద్ద ప్రయాణీకులు, రోగుల బంధువులు బస్సుల కోసం మండుటెండల్లో మలమలమాడుతూ వానల్లో తడుస్తూ తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. అనివార్యమై వారంతా బస్సులకోసం వేచి ఉంటూ అవస్థలు పడుతున్నారు. సోమశిల రోడ్డు సెంటర్‌లో అనంతసాగరం, సోమశిల, అప్పారావుపాళెం, మహిమలూరు, కలువాయి తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణకులు అక్కడ దుకాణాల పంచన బస్సులు, ఆటోల కోసం వేచి ఉంటూ ఇబ్బందిపడుతున్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నిత్యం వచ్చే రోగులు, వారి బంధువులు హాస్పిటల్ ఎదుట షెల్టరు లేక అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యల పట్ల ఎవరుకూడా కనికరించడం లేదని వాపోతున్నారు. రెవిన్యూ డివిజన్‌కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మున్సిపల్ కేంద్రం అయిన ఆత్మకూరు పట్టణంలో నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటారు. మున్సిపల్ బస్టాండు వద్ద గతంలో ఒక షెల్టరు ఉండగా ఏడాదిన్నర క్రితం దాన్ని అధికారులు తొలగించగా నాటినుండి ఎవరెంతగా మొరపెట్టుకుంటున్నా నిర్మించే పరిస్థితి లేకపోగా ఇటీవల ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ సోదరుడు దివంగత మంత్రి గౌతంరెడ్డిపేరుతో ఉన్న ఎంజిఆర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వంత నిధులతో బస్టాండును నిర్మించారు. ఆత్మకూరు-నెల్లూరుపాళెం మార్గంలో ప్రభుత్వ జిల్లా వైద్యశాల ఎదుట ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. అక్కడి ప్రయాణీకుల అవస్థలు గమనించిన ఆనం వెంకటరమణమ్మట్రస్ట్‌వారు ఒక చిన్నిపాటి షెల్టరు నిర్మించగా కొంతమేరకు సౌకర్యంగా ఉంటుండగా ఆసమీప రియల్టర్లు దాన్ని తొలగించారు. ఇక అధికారులపరంగా నిర్మించాలని పదేపదే వేడుకుంటున్నా ఏమాత్రం చెవికెక్కించుకోవడం లేదు, దాంతో హాస్పిటల్‌కు వచ్చిపోయే రోగులు, వారి బంధువుల బస్సులు, ఆటోలకోసం రోడ్డు అంచున ఎండలో,వానలో వేచి ఉంటూ తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. నిత్యం ఈమార్గాన వెళ్ళే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణీకుల అవస్థలు చూస్తూనే ఉంటున్నా ఏమాత్రం స్పందించడంలేదని సర్వత్రా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యశాల, సోమశిల రోడ్డుసెంటర్,ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి, నాగులపాడురోడ్డు సెంటర్, ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డుసెంటర్‌లలో బస్‌షెల్టర్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులు కూడా ఇలాంటి ప్రజాసమస్యల పట్ల స్పందించడంలేదని కూడా పలువురు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గమనిస్తారేమో చూడాల్సి ఉంది.

# ఆత్మకూరులో నాటినుండి నేటివరకు రాజకీయం




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడినప్పటినుండి అధికదపాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించగా 3దపాలు ఇండిపెండెంట్లు విజయం సాధించడం విశేషం. ఈదపా ఎన్నికల్లో ఆనం,మేకపాటి కుటుంబాల నేతలు తలపడుతున్నారు. తెలుగుదేశం అభ్యర్థిగా మాజీ మంత్రి,సీనియర్‌నేత ఆనం రామనారాయణరెడ్డి, వైసిపి అభ్యర్థిగా స్థానికఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిలు పోటీచేయనున్నారు. ఆనం అభివృద్ధిప్రదాతగా పేరుగాంచగా విక్రం నిత్యం ప్రజల్లో తిరిగిననేతగా పేరుగాంచారు. ఇరువురిమద్యద పోటీ మాత్రం రసవత్తరంగా ఉంది. ఆత్మకూరు నియోజకవర్గ చరిత్ర చూస్తే 1952లో ఈ నియోజకవర్గంలో ప్రప్రధమంగా ఎన్నికలు జరిగాయి. ఇప్పటివరకు 17దపాలు ఎన్నికలు జరుగగా 9దపాలు కాంగ్రెస్ అభ్యర్థులు, రెండు దపాలు తెలుగుదేశం అభ్యర్థులు, 3దపాలు ఇండిపెండెంట్ అభ్యర్థులు, 3దపాలు వైఎస్ఆర్‌కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. బెజవాడ, ఆనం, మేకపాటి, తదితర పెద్దపెద్ద కుటుంబాలకు చెందిన వారు ఇక్కడ పోటీచేసి గెలుపొందగా అత్యధికంగా 3దపాలు శాసనసభ్యులుగా విజయం సాధించిన ఘనత డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డికి దక్కింది. నాయకులు వైరైనా మేకపాటి కుటుంబానికి చెందిన నేతలు 3దపాలు, ఆనం కుటుంబానికి చెందిన నేతలు నాలుగుదపాలు శాసనసభ్యులయ్యారు. ఈనియోజకవర్గంలో జాతీయపార్టీలను కాదని స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసిన వారు 3దపాలు గెలుపొందారు. మరో నెలరోజుల్లో జరునున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆనం-మేకపాటి కుటుంబాలకు చెందిన నాయకులు పోటీచేయనున్నారు. ఈదపా ఎన్నికల్లో సీనియర్ నేత, ఆనం కుటుంబానికి చెందిననేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాత్యులుగా వ్యవహరించిన తాజా వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనుండగా ఆయనపై తలవనితలంపుగా రాజకీయాల్లో ప్రవేశించిన స్వల్ప అనుభవంమాత్రమే కలిగిన, తాజా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి కుటుంబానికి చెందిన మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోటీచేయనున్నారు. ఇక్కడ మేకపాటి గౌతంరెడ్డి రెండు దపాలు వైసిపి తరపున పోటీచేసి గెలుపొంది రాష్ట్ర మంత్రిగా వ్యవహరిస్తూ ఆకస్మిక గుండెపోటుకుగురై మృతిచెందడంతో 2022లో జరిగిన ఉప ఎన్నికల్లో ఆయన సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా పోటీచేసి విజయం సాధించి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న విషయం విధితమే. 2009లో ఇక్కడ శాసనసభ్యులుగా కాంగ్రెస్ తరపున విజయం సాధించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రిగా పనిచేసిన ఆనం రామనారాయణరెడ్డి ఈదపా తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్నారు. ఎన్నికలు ఆత్మకూరు నియోజకవర్గంలో 18వదపా సార్వత్రిక ఎన్నికలు సోమవారం జరుగగా తాజా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి వైసిపి అభ్యర్థిగా, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయడంతో ఈదపా ఆత్మకూరు ప్రజలు అసెంబ్లీకి ఆనంను పంపుతారా, విక్రంను పంపుతారా చూడాల్సి ఉంది.

| జరిగినసంవత్సరం. | అభ్యర్థి | పార్టీ | వచ్చిన ఓట్లు | ఫలితం |
|---|---|---|---|---|
| 1. 1952 | జి.సి.కొండయ్య | ఇండినెండెంట్ | 20182 | విజయం |
| | జి.టి.నాయుడు | కాంగ్రెస్ | 10560 | ఓటమి |
| 2. 1955 | బెజవాడగోపాల్‌రెడ్డి | కాంగ్రెస్ | 25036 | విజయం |
| | జి.సి.కొండయ్య | ఇండిపెండెంట్ | 10922 | ఓటమి |
| 3. 1959 | ఆనం సంజీవరెడ్డి | కాంగ్రెస్ | 22380 | విజయం |
| | జి.సి.కొండయ్య | ఇండిపెండెంట్ | 22351 | ఓటమి |
| 4. 1962 | ఆనం సంజీవరెడ్డి | కాంగ్రెస్ | 31445 | విజయం |
| | పెళ్ళకూరు రామచంద్రారెడ్డి | ఇండి | 23249 | ఓటమి |
| 5. 1967 | పెళ్ళకూరు రామచంద్రారెడ్డి | ఇండి | 33394 | విజయం |
| | ఆనం సంజీవరెడ్డి | కాంగ్రెస్ | 29309 | ఓటమి |
| 6. 1972 | కంచర్ల శ్రీహరినాయుడు | కాంగ్రెస్ | 30349 | విజయం |
| | జి.సి.కొండయ్య | ఇండిపెండెంట్ | 25009 | ఓటమి |
| 7. 1978 | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 36045 | విజయం |
| | జి.సి.కొండయ్య | జనత | 32807 | ఓటమి |
| | కంచర్ల శ్రీహరినాయుడు | రెడ్డికాంగ్రెస్ | 13336 | ఓటమి |
| 8. 1983 | ఆనం వెంకటరెడ్డి | తెలుగుదేశం | 44287 | విజయం |
| | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 30038 | ఓటమి |
| 9. 1985 | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 46105 | విజయం |
| | ఎం.వెంకయ్యనాయుడు | బిజెపి | 45275 | ఓటమి |
| 10. 1989 | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 48965 | విజయం |
| | కర్నాటి ఆంజనేయరెడ్డి | బిజెపి | 48631 | ఓటమి |
| 11. 1994 | కొమ్మి లక్ష్మయ్యనాయుడు | తెలుగుదేశం | 58591 | విజయం |
| | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 40962 | ఓటమి |
| 12. 1999 | బొల్లినేని కృష్ణయ్యనాయుడు | కాంగ్రెస్ | 55309 | విజయం |
| | కొమ్మి లక్ష్మయ్యనాయుడు | తెలుగుదేశం | 53185 | ఓటమి |
| 13. 2004 | కొమ్మిలక్ష్మయ్యనాయుడు | ఇండిపెండెంట్ | 43347 | విజయం |
| | బొల్లినేని కృష్ణయ్యనాయుడు | బిజెపి | 38950 | ఓటమి |
| | డాక్టర్ బి.సుందరరామిరెడ్డి | కాంగ్రెస్ | 32686 | ఓటమి |
| 14. 2009 | ఆనం రామనారాయణరెడ్డి | కాంగ్రెస్ | 76907 | విజయం |
| | కొమ్మి లక్ష్మయ్యనాయుడు | తెలుగుదేశం | 58263 | ఓటమి |
| | షేక్ ఖాజావలి | ప్రజారాజ్యం | 8772 | ఓటమి |
| 15. 2014 | మేకపాటి గౌతంరెడ్డి | వైసిపి | 91686 | విజయం |
| | గూటూరు మురళీకన్నబాబు | తెలుగుదేశం | 60288 | ఓటమి |
| 16. 2019 | మేకపాటి గౌతంరెడ్డి | వైసిపి | 92758 | విజయం |
| | బొల్లినేని కృష్ణయ్యనాయుడు | తెలుగుదేశం | 70482 | ఓటమి |
| 17. 2022 | మేకపాటి విక్రమ్‌రెడ్డి | వైసిపి | 1,02,074 | విజయం |
| | జి.భరత్‌కుమార్‌యాదవ్ | బిజెపి: | 19332 | ఓటమి |

# స్వీప్ కార్యక్రమాలతో జిల్లాలో పెరిగిన పోలింగ్ శాతం

**- 2019 ఎన్నికల్లో 76.91, 2024లో 79.63 శాతం ఓటింగ్ నమోదు**

**గత ఎన్నికల కంటే 2.72 శాతం పెరిగిన పోలింగ్‌శాతం**

**సత్ఫలితాలినిచ్చిన ఓటరు సహాయకేంద్రాలు, సెల్ఫీబూత్‌ల ఏర్పాటు**





**నెల్లూరు, (మేజర్ న్యూస్)** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ ఆధ్వర్యంలో జిల్లాలో ముమ్మరంగా చేపట్టిన ఓటరు అవగాహన (స్వీప్) కార్యక్రమాలు సత్ఫలితానిచ్చాయి. దీంతో 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం 2019 ఎన్నికల పోలింగ్ కంటే ఎక్కువగా నమోద్కెంది. సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల్కెనప్పటి నుంచి ఓటర్లను చ్కెతన్యపరిచే కార్యక్రమాలను జిల్లావ్యాప్తంగా మొదలుపెట్టారు. మే 13 పోలింగ్‌డే వరకు కూడా ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించి స్వీప్ కార్యక్రమాలను ప్రతి గ్రామంలోనూ చేపట్టారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో రిటర్నింగ్ అధికారులు స్వీప్ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి ఓటర్లలో చైతన్యం కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించారు. స్వీప్ కార్యక్రమాల్లో ప్రధానంగా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించడం, ఎల్‌ఈడి స్క్రీన్లతో కూడిన వాహనాల్లో ఓటు వినియోగం, ఆవశ్యకత, ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. అలాగే నగరంలోని ప్రధాన కూడళ్లు, ప్రాంతాల్లో వాల్‌పోస్టర్లు అంటించి ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఓటుహక్కు ప్రాధాన్యత అందరి తెలిసేలా విద్యార్థులతో నిర్వహించిన ర్యాలీలు, మానవహారాల వలన ప్రజల్లో బాగా అవగాహన కలిగింది. పోలింగ్ తేది అయిన మే 13 పోలింగ్‌డే ప్రతిఒక్కరికి బాగా గుర్తుండేలా ముమ్మర ప్రచారం నిర్వహించారు. యువతకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కలిగేలా జిల్లావ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జిల్లాస్థాయి అధికారులు, ప్రముఖులతో ప్రారంభించిన ఓటరు సెల్ఫీబూత్‌లు బాగా ఆకట్టుకున్నాయి. అలాగే ఓటు ఎక్కడుందో తెలుసుకునేందుకు ప్రధాన కూడళ్లలో ఏర్పాటుచేసిన ఓటరు సహాయ కేంద్రాలు కూడా బాగా ఉపయోగపడ్డాయి. చాలామంది ఈ కేంద్రాలకు వచ్చి తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని ఓటుహక్కు వినియోగించుకున్నారు. నియోజకవర్గానికి ఒక పింక్ పోలింగ్ కేంద్రం, యువత కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలు, దివ్యాంగ ఉద్యోగులతో నడిచే పోలింగ్ కేంద్రాలను మోడల్ పోలింగ్ కేంద్రాలు తీర్చిదిద్ది ఓటర్లను ఆకర్షించారు. మహిళలు ఎక్కువగా ఉన్న పోలింగ్ కేంద్రాన్ని పింక్ పోలింగ్ కేంద్రాలుగా ఏర్పాటుచేసి మహిళలకు ఘనస్వాగతం పలికి మహిళలందరూ ఓటుహక్కు వినియోగించునేలా ఆహ్లాదకర వాతావరణం కల్పించారు. ఈ స్వీప్ కార్యక్రమాల వలన జిల్లాలో గతం కంటే ఎక్కువ పోలింగ్ శాతం నమోద్కెంది.

**2019లో 76.91శాతం, 2024లో 79.63శాతం పోలింగ్**

2019 సార్వత్రిక ఎన్నికల్లో జిల్లాలోని అసెంబ్లీ, పార్లమెంటుకు 76.91శాతం పోలింగ్ కాగా ఈ ఎన్నికల్లో 79.63శాతం పోలింగ్ నమోద్కెంది. 2019 ఎన్నికల కంటే 2.72 శాతం ఎక్కువగా ఓట్లు పోలయ్యాయి. జిల్లాలో మే 13న పోలింగ్‌రోజున ఉదయం నుంచే ఓటర్లు పెద్దఎత్తున పోలింగ్ కేంద్రాల వద్ద బారులుతీరగా అర్థరాత్రి వరకు జిల్లాలో పోలింగ్ నమోద్కెంది. 2019 కంటే కూడా పురుషులు, మహిళల ఓటింగ్ శాతం కూడా ఈ ఎన్నికల్లో పెరిగింది. 2019లో పురుషుల ఓటింగ్ 77.69శాతం కాగా 2024లో 2.98శాతం పెరిగి 80.67శాతంగా నమోద్కెంది. అలాగే 2019లో మహిళల ఓటింగ్ 76.83శాతం కాగా 2024లో 2.44 శాతం పెరిగి 79.37శాతంగా ఓటింగ్ నమోద్కెంది.

# ఎన్నికల్లో ఎన్‌ఆర్‌ఐల కృషి అనన్యసామాన్యం





**-సప్తసముద్రాలు దాటొచ్చి పోలింగ్‌లో పాల్గొన్న వారందరికి ప్రత్యేక కృతజ్ఞతలు**

**-ఎన్ఆర్ఐ టీడీపీ నేతలకు చంద్రబాబు కితాబు**

**-పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ఎన్ఆర్ఐ గ్రాట్యుటీ డిన్నర్ కార్యక్రమం**

**-జూమ్ కాల్ ద్వారా పాల్గొని ఎన్‌ఆర్‌ఐల సేవలను కొనియాడిన టీడీపీ అధినేత చంద్రబాబు**

**నెల్లూరు (మేజర్ న్యూస్ )**ఏపీలో మే 13వ తేదిన జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రవాసాంధ్రులు ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి పోలింగ్ ప్రక్రియలో భాగస్వామ్యంకావడం అనన్యసామాన్యమని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. మేము సైతం అంటూ వివిధ దేశాల్లో స్థిరపడ్డ ఎన్‌ఆర్‌ఐలు ఏపీకి చేరుకుని దాదాపు నెల రోజులుగా ఎన్డీయే కూటమి గెలుపు కోసం పనిచేయడం అద్వితీయమని, వారి సేవలు మరవలేనివని కొనియాడారు. మంగళవారం సాయంత్రం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్‌ఆర్‌ఐ టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ వేమూరి రవి, గల్ఫ్ టీడీపీ అధ్యక్షుడు రావి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌ఆర్‌ఐ గ్రాట్యుటీ డిన్నర్ కార్యక్రమంలో అధినేత చంద్రబాబునాయుడు జూమ్‌కాల్ ద్వారా పాల్గొని ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎన్డీయే కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక ఆకర్షణగా నిలవగా... ఆయనతో సెల్ఫీలు దిగెందుకు పలువురు ఎన్‌ఆర్‌ఐలు ఆసక్తి చూపించారు. వెంకట్ కోడూరి, మాలేపాటి సురేష్ తదితరులు ఎన్నికల వేళ తాము నిర్వహించిన విధులు, పోలింగ్ సరళిని చంద్రబాబుకు వివరించారు. ఈ సందర్భంగా అధినేత చంద్రబాబు మాట్లాడుతూ... ఓటుహక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు. ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును నిర్భయంగా వినియోగించుకొన్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుందని, అలా ఏపీలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం కోసం దేశవిదేశాల్లోని ఎన్‌ఆర్‌ఐలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకోవడం అభినందనీయమన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రత్యేక పాలసీ తీసుకొచ్చి ఎన్‌ఆర్‌ఐల సమస్యల కోసం పనిచేస్తామన్నారు. గడిచిన ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐల సంక్షేమంపై దృష్టిపెట్టకపోవడంతో వారిద్వారా రాష్ట్రానికి వచ్చే పరిశ్రమలు రాకుండా ఆగిపోయాయని, గల్ఫ్ దేశాల్లోని ఎన్‌ఆర్‌ఐలు ప్రమాదం బారినపడితే రూ.లక్ష, ప్రమాదవశాత్తూ చనిపోతే రూ.10 లక్షలు, అక్కడ వారికి ఏదైనా న్యాయ సమస్యలు తలెత్తితే రూ.50 వేల వరకు అందేలా నాడు టీడీపీ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీ ఎన్‌ఆర్టీ విభాగం కింద టీడీపీ హయాంలో ఇమ్మిగ్రేషన్, ఇతర సమస్యలతో ఇబ్బంది పడేవారిని స్వదేశాలకు తరలించడంతోపాటు దుబాయ్ తదితర గల్ఫ్ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇప్పించడం కోసం తమ ప్రభుత్వం రెండు శిక్షణ కేంద్రాలు నిర్వహించిందన్నారు. మన రాష్ట్రం నుంచి ఉపాధి కోసం విదేశాలకు వెళ్లే వారికి మంచి వేతనం లభించేలా, వారికి శిక్షణ అందించేలా సదరు కేంద్రాలను నడపడం జరిగిందన్నారు. నాడు టీడీపీ ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐల కోసం చేపట్టిన కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్‌ఆర్‌ఐల సంక్షేమం కోసం కృషి చేస్తామని, నేరుగా తనను కలిసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీ భవిష్యత్తు కోసమే తాము కుటుంబ సభ్యులతో సహా స్వచ్ఛందంగా ఏపీకి తరలివచ్చి ఎన్నికల ప్రక్రియలో పాల్గొన్నామని, స్వయంగా ఓటు వేయడం సంతోషంగా ఉందని పలువురు ఎన్‌ఆర్‌ఐలు హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు అధికారంలోకి వస్తనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, కూటమి గెలుపు ఏపీకి మలుపు కాబోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యాలయ కార్యనిర్వహక కార్యదర్శి పి.అశోక్‌బాబు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బుచ్చిరాం ప్రసాద్, గన్నవరం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రావు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బూర్ల రామాంజనేయులు, పెనమలూరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బోడె ప్రసాద్, గుంటూరు మిర్చియార్డ్ చైర్మన్ మన్నవ సుబ్బారావు, మాజీ మహిళా చైరపర్సన్ నన్నపనేని రాజకుమారి, అమెరికా ఎన్‌ఆర్‌ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోమటి జయరామ్, అరవింద్ వేమూరు, చప్పిడి రాజశేఖర్ లతో పాటు సుమారు 500 మంది ఎన్‌ఆర్‌ఐలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి వివర్స్ సోసైటీ బలోపేతం చేసేందుకు వారి అమ్మకాలను ప్రోత్సహించేలా టీడీపీ కేంద్ర కార్యాలయంలో పనిచేసే హౌస్ కీపింగ్, ఆఫీస్ బాయ్స్, సెక్యూరిటీ సిబ్బందికి రూ. 2 వేలు విలువ చేసే గిఫ్ట్ చెక్స్ ను ఎన్‌ఆర్‌ఐ టీడీపీ సభ్యులు అందజేశారు.

# 19వతేదీ నుండి పెనుశిల నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు



**నెల్లూరు కల్చరల్ న్యూస్ మే 15:** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన రాపూరు మండలంలో వెలసియున్న శ్రీపెనుశీల లక్ష్మీనరసింహస్వామి ఆదిలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం నందు తేదీ 19-05-2024 ఆదివారం నుండి 25-05-2024 శనివారం వరకు బ్రహ్మోత్సవాలలో భాగంగా 19-05-2024వతేదీ ఆదివారం ఉదయం శ్రీవార్ల ఉత్సవమూర్తులను గోనుపల్లి నుండి పెంచలకొన క్షేత్రమునకు శోభాయాత్రగా వేంచేయుట,సాయంత్రం శ్రీవార్లకుపూలంగిసేవ 20వతేదీ సోమవారం ఉదయం తిరుచ్చి ఉత్సవం, ధ్వజారోహన సాయంత్రం శేషావాహనసేవ 21వతేదీ ఉదయం హంసవాహనసేవ సాయంత్రం బంగారు హనుమంతుసేవ,22వతేదీ నరసింహస్వామి జయంతి సందర్భంగా ఉదయం సింహావహనసేవ,రాత్రి 11గంటలకు బంగారు గరుడసేవ,23వతేదీ ఉదయం తిరుకళ్యాణం,సాయంత్రం గజావాహన,రాత్రి ఏకాంతసేవ,24వతేదీ ఉదయం వాసంతోత్సవ%శీ%, చక్రస్నానం సాయంత్రం అశ్వవాహన సేవ 25వతేదీ శ్రీవార్ల ఉత్సవమూర్తులు పెంచలకొన నుండి గోనుపల్లి గిరిజన సంఘమునకు వేంచేయుట అని దేవస్థానం ఈ. ఓ.కె.సాగర్ బాబు తెలిపారు.